

మాట్లాడుతున్న నాయకులు

ఫుట్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను ఆపాలి

నేడు నంద్యాల చెక్ పోస్ట్ నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

నన్నూరు హైవేపై పుట్ వే బ్రిడ్జి నిర్మాణ పనులు ఆపాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తులు డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించ నందున ఈనెల 26న నన్నూను నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన , ధర్నా చేస్తామని ప్రకటించారు. ఆదివారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం రైతు సంఘం నాయకులు మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న , గ్రామ పెద్దలు శంషుద్దీన్, షాబుద్దీన్, కాంగ్రెస్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు పఠాన్ మియా, సిఐటియు మండల అధ్యక్షులు జి.శ్రీధర్ టిడిపి వార్డు మెంబర్ రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేష్, సలాంబాష, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెంకట్ నాయుడు, హమాలి నాయకులు అశోక్ నాయుడు చిన్న లక్ష్మన్న రైతులు సంజీవ బషీర్ జహీర్ బాష తిప్పన్న లక్ష్మన్న రోశన్న ఆంజనేయులు రాజేష్ ఆటో నాయకులు చిన్న మద్దయ్యలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి పైన ఫ్లై ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ బ్రిడ్జి నిర్మించాలని యేళ్లతరబడి కోరుతున్నా ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఈ రహదారి పైన అనేక మంది గ్రామస్తులు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఈ గ్రామాన్ని ఆ నుకొని లొద్దిపల్లె ,మీదివేముల, బైరాపురం, ఉయ్యాలవాడ ఉప్పలపాడు కలుగొట్ల బుక్కాపురం గ్రామాల ప్రజలు నిరంతరం మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి తమ తమ పనుల నిమిత్తం వేలాది మంది వెళుతుంటారన్నారు. వీరందరూ తమ గ్రామాలకు తిరిగి వచ్చేదాకా ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి ఉందని తెలిపారు. గతంలో అనేకసార్లు హైవే అథారిటీ , మండల తహశీల్దార్, కలెక్టర్, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదన్నారు. రూ. కోటి 30 లక్షలు ఖర్చు చేసి ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినా ఉపయోగం లేదని అన్నారు. పనులు ప్రారంభించిన తర్వాత గత నెల 27 నుండి గ్రామ ప్రజలు విద్యార్థుల ఆధ్వర్యంలో రెండుసార్లు పనులు బంద్ చేసి ఒక్కరోజు సామూహిక దీక్షలు చేపట్టి కలెక్టర్‌కు స్పందనలో వినతి పత్రం ఇచ్చినా స్పందనలేదన్నారు. తక్షణమే కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఎంపి సంజీవ్ కుమార్ జోక్యం చేసుకొని పుట్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపివేసి హైవే పైన ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేశారు. సోమవారం 26న నంద్యాల చెక్‌పోస్టు నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ ధర్నా కార్యక్రమాన్ని నన్నూరు గ్రామ ప్రజలు రాజకీయాలకతీతంగా జయప్రదం చేయాలని కోరారు.

పరిశ్రమలపైనా బాదుడు

- ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ రూపంలో భారం - భారీగా పెరిగిన విద్యుత్ బిల్లులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లపైనా బాదుడు పడింది. ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ పేరుతో ప్రభుత్వం అదనపు భారం వేసింది. దీంతో పరిశ్రమలకు వచ్చే విద్యుత్ బిల్లులు భారీగా పెరిగాయి...

2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు వాడుకున్న విద్యుత్ వినియోగాన్ని 18 ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా తీసి ట్రూ అప్ చార్జీలు యూనిట్‌కు అప్పట్లో వినియోగించిన యూనిట్‌కు ఏడు పైసల చొప్పున వసూలు చేస్తున్నారని విద్యుత్ శాఖ చెబుతోంది. 2021-2022 సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్‌లో వాడుకున్న వినియోగానికి సంబంధించి అప్పట్లో వాడుకున్న వినియోగానికి యూనిట్‌కు 23 పైసలు చొప్పున ట్రూఅప్ భారం విధించారు. ఆ నెలకు సంబంధించిన విద్యుత్ బిల్లు జూన్ నెలలో వచ్చింది. అందులో సామాన్యులపై పెంపు భారం పడింది. సామాన్యులు, దుకాణదారులతో పాటు పరిశ్రమలపై కూడా ఈ నెలలో విద్యుత్ బిల్లులు ముట్టుకోవాలంటేనే షాక్ కొడుతోంది. గత ఏడాది ఆగష్టు నుంచే తొలి విడత ట్రూఅప్ ఛార్జీలను వసూలు చేస్తుండగా ఈ నెల నుంచి రెండో విడత ట్రూఅప్ ఛార్జీలను వసూలు చేస్తుండటంతో సామాన్యులపై అదనపు భారం పడుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 7,630 పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లు(ఎల్‌టి3) ఉన్నాయి. ఆ కనెక్షన్ల వినియోగదారులందరూ కలిసి మే నెలలో 2.91 లక్షల యూనిట్ల విద్యుత్‌ను వినియోగించారు. ఇలా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న వాణిజ్య వినియోగదారులందరి మీద ఒక్క నెలలోనే రూ.67.09 లక్షల మేర ట్రూ అప్ భారం పడింది. మరో వైపు ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజి కాస్ట్ అడ్జస్ట్‌మెంట్(ఎఫ్‌పిపిసిఎ) రూపంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులపై తీవ్ర భారం మోపింది. 2023 ఏప్రిల్‌లో వినియోగించుకున్న వినియోగానికి యూనిట్‌కు 40 పైసలు చొప్పునకింద అదనపు చార్జీలు జూన్‌లో వసూలు చేస్తున్నారు. ఇవి విద్యుత్ వినియోగదారుడికి అదనపు భారంగా మారింది. ఇలా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న వాణిజ్య వినియోగదారులపై ఎఫ్‌పిసిసిఎ రూపంలో ఈ ఒక్క నెలలోనే రూ.33.81 లక్షల మేర భారం పడింది. వినియోగదారులపై ట్రూఅప్‌తో పాటు ఎఫ్‌పిసిసిఎ రూపాల్లో భారం వేయడంతో యూనిట్‌కు 63 పైసల చొప్పున భారం పడింది. గతంలో రూ.10వేలు కరెంట్ బిల్ వచ్చే వారికి ఈ నెలలో రూ.13వేల నుంచి రూ.15వేల వరకు కరెంట్ బిల్ వచ్చింది. గతంలో రూ.15వేలు బిల్ వచ్చిన వారికి ప్రస్తుతం రూ.20వేలకు పైబడి కరెంట్ బిల్ వచ్చింది. గతంలో రూ.20వేలు వచ్చే వారికి ఈ నెలలో రూ.25 వేల నుంచి రూ.28వేల వరకూ కరెంట్ బిల్ వచ్చింది.

జిపిఎస్ విధానం సరికాదు

ఉపాధ్యాల సంఘాల సదస్సలో ఫ్యాప్టో నేతలు

ప్రజాశక్తి-కర్నూల్ అగ్రికల్చర్

ర్యాలీ గా వెళ్తున్న దృశ్యం

సిపిఎస్ స్థానంలో జిపిఎస్ విధానం సరికాదని, ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఫ్యాప్టో రాష్ట్ర నేతలు సురేష్ కుమార్, హదయ రాజు, ప్రకాష్ రావు, తిరువన్నాలు డిమాండ్ చేశారు. ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యా రంగ సదస్సును ఆదివారం నిర్వహించారు. జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎస్.గోకారి అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సులో ఫ్యాప్టో రాష్ట్ర కో ఛైర్మన్ కె.ప్రకాష్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. సురేష్ కుమార్ , జి.హృదయ రాజు ,హెచ్.తిమ్మన్నలు మాట్లడారు. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అనే విధానం ను బలవంతంగా ఉద్యోగుల పై రుద్దటానికి ప్రయత్నం చేస్తుందన్నారు. దీనిని ఫ్యాప్టో ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని రూపొందించిన ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను తీర్చే సత్తా ఫ్యాప్టోకు మాత్రమే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఇపిని అమలు చేసి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. పిఆర్‌సి సమయంలో ఉద్యమాన్ని ఫ్యాప్టో ప్రారంభించిన అనంతరం ఎపిజెఎసిలకు విడచి పెట్టిందన్నారు. కానీ ఇప్పుడు ఫ్యాప్టోనే ఉద్యమాన్ని నడుపుతుందన్నారు. విద్యా శాఖ ఉన్నత అధికారి అర్ధరాత్రి ,అపరాత్రి అనకుండా అధికారులను వెంట పెట్టుకొని విద్యార్థుల ఇండ్లను సందర్శించి ప్రశ్నలు వేయటం, అంత మంది అధికారులను చూసి భయం తో వారు సమాధానం చెప్పలేక పోతే టీచర్స్‌ను బలి పశువులుగా చెస్తున్నారన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి నాడు నేడు పనులు చేసిన టీచర్స్ త్యాగాన్ని అధికార్లు గుర్తించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్తు సమావేశ భవనం నుండి ర్యాలీగా రాజ్‌విహార్ సెంటర్ వరకు వెళ్లి నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప, జయరాజు, రాష్ట్ర కార్యదర్శి నాగమణి, నంద్యాల జిల్లా కార్యదర్శి సుధాకర్, నంద్యాల జిల్లా ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ సుబ్బన్న, హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నారాయణ, ఎపిటిఎఫ్ 257 రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొట్ల చంద్ర శేఖర్, ఎపిటిఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి మరియానందం , బిటిఎ రాష్ట్ర నాయకులు రామశేషయ్య, ఎస్‌టియు నుండి జనార్ధన్. ప్రసన్నరాజు, నాగరాజు, ఆయా సంఘాల నాయకులు , ఉపాధ్యాయులు పాల్గన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి సహకారం

- ఎస్‌సి రైతుల ఎంపికకు సన్నాహం
- సహజ ఎరువులు, విత్తనాల పంపిణీకి కృషి
- ప్రజాశక్తితో ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఎస్.శ్రీనివాస్ కుమార్

జిల్లాలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన రైతులను వ్యవసాయపరంగా అభివృద్ధి వైపు నడిపించేందుకు ఎస్సీ కార్పొరేషన్ నడుంబిగించిందని ఎస్సీ కార్పొరేషన్ ఇడి ఎస్.శ్రీనివాస్ కుమార్ అన్నారు. వ్యవసాయ రంగంలో ప్రకృతి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి వాటి ఫలాలను ఎస్సీ రైతులకు అందించాలని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ఎస్సీ కార్పొరేషన్‌లో చాలాకాలంగా అభివృద్ధి పథకాలు లేవన్న విమర్శ వినిపిస్తోంది. దీనిపై మీరేమంటారు ?

ఇడి : ఎస్సీ కార్పొరేషన్ లో ఆర్థిక రుణాల మంజూరు ప్రస్తుతం అందుబాటులో లేదన్న మాట వాస్తవమే. ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి కోసం ప్రత్యేక స్కీములను తీసుకొచ్చింది. అందులో ప్రధానంగా ప్రకృతి వ్యవసా యాన్ని ఎస్సీ రైతులకు పరిచయం చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎలాంటి ప్రయోజనాలను కార్పొరేషన్ ద్వారా అందిస్తోంది?

ఇడి : నేడు మనిషి తినే ఆహారం మొదలు నేల, నీరు, గాలి క్రమక్రమంగా కలుషితం అవుతూ వస్తున్నాయి. దీన్ని నివారించడానికి ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తెస్తోంది. దీనివల్ల ఆహార కలుషితాన్ని నివారించడం మాత్రమే కాకుండా తక్కువ ఖర్చుతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి అన్నది దీని ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా వ్యవసాయ శాఖ సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ రైతులను గుర్తించి వారికి ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సహజ ఎరువులను, విత్తనాలను అర్హులైన రైతులకు అందజేసి సహకరించనున్నాం. ఇందులో భాగంగా మొదటగా అర్హులైన ఎస్సీ రైతుల జాబితాను సిద్ధం చేస్తున్నాం. ఎంక్వయిరీ చేసిన జాబితాను వ్యవసాయ శాఖకు అందజేస్తాం. ఆపైన త్వరలో వారికి కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు, జీవామృతం ఇతర సహజ ఎరువులను రైతులకు అందజేయనున్నారు.

ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు ఏమిటి?

ఇడి : ప్రకతి వ్యవసాయం నిర్వహించడం వల్ల రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయాన్ని పొందే అవకాశం ఉంది. తద్వారా ఆర్థికంగా లాభాలు గడించడంతోపాటు నాణ్యమైన పంట ఉత్పత్తి సాధించే అవకాశం ఉంది.

ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక పరిస్థితి అధిగమించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఇడి : గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రుణాల బకాయిలను రాబట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. ఇచ్చిన రుణాలు తిరిగి రాబట్టుకున్నప్పుడే కార్పొరేషన్ సమర్థవంతంగా నడపగలుగుతాం. అందు కోసం ఈ ప్రక్రియను ప్రస్తుతం వేగంగా కొనసాగిస్తున్నాం. మొండి బకాయిలను రాబట్టేందుకు పూచీకత్తుదారులకు నోటీసులు పంపి శాలరీ రికవరీ చేస్తున్నాం.

జిల్లాలో మొత్తం ఎంత రుణాల బకాయి కార్పొరేషన్‌కు రావాల్సి ఉంది?

ఇడి : కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 28.09 కోట్ల రుణబకాయిలు రాబట్టాల్సి ఉంది. జిల్లాలో ఇప్పటివరకు 6.86 కోట్ల బకాయిలను రాబట్టాం. ఇంకా 21.22 కోట్ల రుణబకాయిలను రాబట్టాల్సి ఉంది. దీన్ని రాబట్టేందుకు కృషి చేస్తున్నాం. రుణగ్రస్తులు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినప్పుడే రుణాలను తోటి వారికి అందించడానికి ఉపకరిస్తుంది. కార్పొరేషన్ అభివృద్ధి చెందుతుంది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి

ప్రజాశక్తి -కోడుమూరు

కోడుమూరు దగ్గర ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం...కర్నూలు జిల్లా హోళగుంద మండలం హెబ్బటం బలుదూరు మల్లయ్య(34), కొత్తపేట బోయ ముత్తయ్య (33), ఆలూరు మండలం కురుకుంద గ్రామానికి చెందిన బోయ వీరేశ్(41) మృ చెందారు. కోడుమూరు ఊరిబయట శనివారం రాత్రి 12 గంటల ప్రాంతంలోకోడుమూరు-కర్నూల్ రోడ్డులో హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద హోళగుంద మండలం కొత్తపేట గ్రామానికి చెందిన 14 మంది కూలీలు బొలెరో వాహనంలో పని కోసం తెలంగాణకు రోడ్డుకు ఎడమ వైపు వెళ్తున్నారు. కర్నూలువైపు నుండి మంత్రాలయంకు వెళ్తున్న మినీ లారీ డ్రైవరు బోయ నరసప్ప తాగిన మైకంలో పూర్తిగా రోడ్డుకు కుడివైపుననుంచి ఎడమ్మెవైపు వచ్చి సదరు బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు. బొలేరో వెహికల్ రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడింది. కోడుమూరు ఎస్ఐ సిబ్బంది ,కోడుమూరు యువకుల సహాయంతో ప్రమాదానికి గురయిన వారిని బయటకు తీశారు. ఈ యాక్సిడెంట్ లో హెబ్బటం గ్రామానికి చెందిన చెందిన బలదూరు మల్లయ్య(34) కొత్తకోట గ్రామంకు చెందిన బోయ ముత్తయ్య(33) ఇద్దరు అక్కడిక్కక్కడే చనిపోయారు. గాయపడిన మిగితా 12 మందిని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి 108 వాహనంలో తరలించారు. ఆసుపత్రిలో బోయ వీరేశ్‌చనిపోయాడు. మిగితా 11 మందికర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

వృద్ధుల సంక్షేమం కోసం పాటుపడుదాం

ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వృద్ధుల ఆదరణను మరువకూడదని, వద్దుల ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని, వద్దుల ఆశ్రమాలు పెరగడం చింతిస్తున్నానని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. వద్దుల సంక్షేమం, భద్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో సద్గురు దత్త పాలి క్లినిక్‌లో నిరుపేద మహిళలకు ఆయన చీరలు పంపిణీ చేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ మనదేశంలో 2007 లో తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం వచ్చిందన్నారు. వృద్ధుల సంక్షేమం, భద్రత కోసమే ప్రతిష్ట చట్టాలను దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం నేటి తరానికి ఉందన్నారు. సమాజంలో అక్కడక్కడ వృద్ధులకు ఆర్థిక మానసిక , ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయన్నారు. పండు టాకుల వేదనా భరితంగా జీవితాన్ని అనుభవిస్తున్న వారి సంక్షేమం,భద్రత కోసం పటిష్ట చర్యలు తీసుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేడు వృద్ధాశ్రమాలు పెరుగుతుండడం చూస్తే వారి పట్ల ప్రేమ ఆప్యాయతలు కొరవడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు స్వాగతం పలుకుతున్న స్థానికులు

సమస్యల పరిష్కారమే లక్ష్యం : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కర్నూలు నగర ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆదివారం 13వ వార్డులోని 30 సచివాలయం పరిధిలో ఉదయం నుండి సాయంత్రం వరకు గాంధీ నగర్, నంద్యాల గేట్, ఎస్‌పిజి కాంపౌండ్,విద్యానగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే దష్టికి పలు సమస్యలను వివరించిన స్థానిక ప్రజలు వెంటనే అధికారులకు ఫోన్ చేసి అప్పటిపడే ఎమ్మెల్యే పరిష్కారం చేసారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ కార్పొరేటర్ విజయలక్ష్మి, వార్డు ఇన్చార్జి లక్ష్మణ్ నాయుడు, నాయకులు గోపి మైకేల్ ,ఏలియా అరుణ్ వైసిపి ముఖ్య నాయకులు కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు లాభసాటిగా కొత్తిమీర సాగు

ఎకరాకు రూ .30 వేలు పెట్టుబడి- రాబడి రూ. 2 లక్షలు

ప్రజాశక్తి-సి బెళగల్

కొత్తిమీరను చూపుతున్న మారందొడ్డి రైతు

సి బెళగల్ మండలం మారందొడ్డిలో కొత్తిమీర పంటలు రైతులను లాభసాటిగా నిలిపాయి. ఇదే గ్రామానికి చెందిన రైతులు సోమప్ప, రుక్మాంగద, బుడ్డ రాముడు, వలి, వీర స్వామి, నరసింహులు ఇలా సుమారు 15 మంది 100 ఎకరాలలో సాగు చేశారు. ఆదోని ప్రాంతంలో దుర్గా సీడ్స్‌ను కేజీ రూ.300 ప్రకారం కొనుగోలు చేసి ఎకరాకు 50 కేజీలు చొప్పున ధనియాలను చల్లారు. ఎకరాకు రూ.25 వేల నుంచి 30 వేల వరకు పెట్టుబడులు పెట్టగా ప్రస్తుతం ఎలాంటి తెగుళ్ల బారిన పడకుండా లాభసాటిగా నిలిపాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడే ఎకరాకు రూ.2 లక్షలు రాబడి నిచ్చిందని వాతావరణం కూడా అనుకూలించడంతో 60 రోజులు దాటిన వెంటనే అదే పంటను సాగుచేస్తూ కొత్తిమీర సాగులో నూతన ఒరవడులు తొక్కుతున్నారు.

'ఉపాధి'కూలీల బకాయిలు చెల్లించాలి

28న సచివాలయాల ముందు నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సమావేశంలో మాట్లాడుతున్న కెవి.నారాయణ

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28న గ్రామ సచివాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ కోరారు. ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం కర్నూలు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక కెకె. భవన్‌లో కె.వెంకట రాముడు అధ్యక్షతన నిర్వహించారు. కెవి నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలకు గత ఎనిమిది వారాలుగా బిల్లులు రావడం లేదన్నారు. ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు వారం రోజులుగా వేతనాలు ఇవ్వాలని చట్టంలో ఉన్నప్పటికిని నిధులు చెల్లిం చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. పనిచేసిన కూలీలకు వేతనాలు ఇవ్వాలని కూలీలను ఆదుకోవాలని కేంద్రాన్ని గట్టిగా అడగ లేని దౌర్భాగ్య పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు, అందుకే ఈనెల 28న గ్రామ సచివాలయాల ముందు 'తిండి అయినా పెట్టండి డబ్బులైనా ఇవ్వండి' అనే నినాదంతో నిరసన చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వర్షాలు సరిగా పడక వ్యవసాయ పనులు లేక కుటుంబ పోషణ కోసం ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలకు వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని అన్నారు. జిల్లా అధికారులు రోజు వారీగా వీడియో కాన్ఫరెన్స్‌లు, టెలి కాన్ఫరెన్స్‌ల ద్వారా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారని, అలాంటి అధికారులకు రెక్క ఆడితే గాని డొక్కనిండని పేదల బతుకుల గురించి ఎందుకు రాష్ట్ర ప్రభు త్వాన్ని గట్టిగా అడగలేకున్నారని ప్రశ్నించారు. సమావేశంలో సిఐటియు మండల అధ్యక్షులు ఉషనయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవెంద్ర, పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా జగదీష్, గోపాల్, ఉపాధ్యక్షులుగా నూర్జహాన్, జ్యోతి, జయమ్మ, ప్రమీల, సహాయ కార్యదర్శిగా ప్రేమానందం, శికామణి రాజు, కోశాధికారిగా వి. రఘు,కమిటీ సభ్యులుగా రవి, సురేంద్ర, రాముడు, రాణమ్మ, రామకష్ణ, తిరుపతిరాజు, ఎం. వెంకటేశ్వర్లు, జయన్న,పద్మ, ఎన్.వెంకట్రాముడు, జి.రేణుక, చిట్టెమ్మ, శీలమ్మ, మైమూద్ ,హైమావతి, మాధవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టిడిపిలో చేరిన పది కుటుంబాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గౌరుచరిత

కల్లూరు మండలం చిన్న టేకూరు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఆదివారం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో వారి స్వగృహంలో నాయకులు పెద్దటేకూరు వెంకటప్ప, బస్తిపాడు రాజు ఆధ్వర్యంలో చిన్నటేటూరు గ్రామానికి చెందిన కురువ మురళి, హోటల్ పద్మ, అనంతయ్య, రాము, ఎన్.ఈశ్వరయ్య, వీరాంజనేయులు, టైలర్ మురళి, మధు, వెంకటేష్, మోహన్ తదితర 10 కుటుంబాలు, తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి గౌరు చరిత పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామాంజనేయులు, మండల నాయకులు మాదేశ్, పెద్దకొట్టాల రంగారెడ్డి, దొడ్డిపాడు బాషా పాల్గొన్నారు.

కార్యకర్తల్లో హుషారు.. లీడర్లు బేజారు

- చోద్యం చూస్తున్న టిడిపి అధిష్టానం
- తలలు పట్టుకుంటున్న కేడర్,
- టిడిపిలో అయోమయం

ప్రజాశక్తి - ఆదోని

సార్వత్రిక ఎన్నికలకు సమయం ముంచు కొస్తోంది. పార్టీ బలోపేతం చేసే దిశగా అధినేతలు నిత్యం ప్రజల్లో తిరుగుతూ తలలో నాలుక లాగా ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. ఒకపక్క సీఎం జగన్ మోహన్ రెడ్డి పార్టీ క్యాడర్లో జోష్ నింపే దిశగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ.. పార్టీ ఇన్చార్జిలకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉండాలని ఆదేశిస్తు న్నారు. మరోపక్క టిడిపి అధినేత చంద్రబాబు బస్సు యాత్ర పేరుతో ప్రజల్లో మమేకమవుతున్నారు. యువగళం పాదయాత్రతో లోకేష్ అధికార పార్టీ నేతల తప్పులను ఎత్తిచూపుతూ, క్యాడర్‌ను ఉత్సాహపరిచే దిశగా ప్రసంగాలు చేస్తూ పావులు కదుపుతున్నపటికీ ఆదోని నియోజకవర్గంలో టిడిపి నాయకుల వ్యవహారం వల్ల కార్యకర్తల్లో అయోమయం చోటు చేసుకుంది. సీటు తమకే అంటూ రోజురోజుకు ప్రచారం చేసుకునే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఎవ్వరి నాయకత్వానా పనిచేయాలో తెలియక అయోమయంలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని క్యాడర్ చెబుతోంది. టిడిపి అధినేత చంద్రబాబు లోకేష్ యాత్ర చేయడం వల్ల క్షేత్రస్థాయిలో టిడిపికి క్యాడర్ ఇప్పటికీ జోష్ మీద ఉన్నారని వారిని ఉపయోగించు కోవడంలో నాయకులు బేజారు పడుతున్నారని పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు. కార్యకర్తల్లో జోష్ ఉన్నప్పటికీ పార్టీకి ఉపయోగించుకుని పూర్వ వైభవానికి కృషి చేసే వారు ఎవ్వరు ? అన్నది పలువురు పేర్కొంటున్నారు. ద్వితీయ శ్రేణి నేతలైన గుడిసె కృష్ణమ్మ, మధిర భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావుఫ్, ఫక్రుద్దీన్, బాసపురం రామస్వామి, రామచంద్రప్పలు వేరే కుంపటి పెట్టడం వల్ల విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. పార్టీ కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు వేరువేరు నిర్వహిస్తూ వస్తున్నారు. అధికార పార్టీ తప్పిదాలను ప్రజలకు వివరించి క్యాడర్‌ను ఒకే తాటిపైకి తీసుకొచ్చే వారు ఉంటే పార్టీకి మంచి రోజులు వచ్చే అవకాశము ఉందని పలువురు చెబుతున్నారు. ప్రస్తుతానికి ఆదోని నియోజకవర్గానికి టిడిపి ఇన్చార్జిగా మీనాక్షి నాయుడు వ్యవహరిస్తున్న నాయకుల గ్రూపు రాజకీయాల వల్ల ఇబ్బందులు పడుతున్నామని క్యాడర్ పేర్కొంటోంది. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు, పరిస్థితులు ముదురుతూ ఉన్న అధిష్టానం మాత్రం చోద్యం చూడడమేమిటని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే పార్టీ నాయకులను పిలిచి సమస్య సద్దుమణిగించేలా అధిష్టానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు.

చర్మకారులకు ప్రత్యేక శిక్షణ, భృతి కల్పించాలి

చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎండి ఆనంద్ బాబు, సుమాల ఆంథోని ఎన్నిక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

లిడ్ క్యాప్ సొసైటీలను పునరుద్ధరించి, చర్మకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి భృతి కల్పించాలనే డిమాండ్‌తో భవిష్యత్తు ఉద్యమాన్ని చేపడుతున్నట్లు చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి ఆనంద్ బాబు, సుమాల ఆంథోని తెలిపారు. ఆదివారం కెవిపిఎస్ కార్యాలయంలో చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొట్టి చక్రపాణి, జి రాజు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా ప్రథమ మహాసభ నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుందని తెలిపారు. నూతన జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్ దేవ సహాయం, జిల్లా అధ్యక్షులుగా యండి ఆనంద్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుమాల ఆంథోని, జిల్లా ఉపాధ్యక్షులుగా నల్లగోటి చక్రపాణి, జి రాజు, ఆర్ హనుమంతు, కే భాస్కర్, చెట్నపల్లి రాజు, జిల్లా సహాయ కార్యదర్శులుగా శ్రీనివాసులు, పరమేష్, ఆదాము, సుమాల రాజు, దావీదు, జిల్లా కమిటీ సభ్యులుగా కాలేబు, హుస్సేన్, నాగరాజు, మునుస్వామి, అంజి లతోపాటు మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. రాష్ట్రంలో లిడ్ క్యాప్ కార్పొరేషన్‌కు చైర్మన్‌ను ఏర్పాటు చేసారన్నారు. జిల్లాకు ఒక లిడ్ క్యాప్ సొసైటీ ఏర్పాటు చేస్తామని, వాటికి నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటిం చినా ఇప్పటికీ ఎక్కడ ఒక రూపాయ కేటాయించలేదన్నారు. ఎమ్మిగ నూరులో మూతబడ్డ లెదర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, జిల్లా కేంద్రంలో అదనంగా మరో లెదర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి, చర్మకార వృత్తిదారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి భతిని కల్పించేలా భవిష్యత్తు ఉద్యమాలను నిర్వహి స్తామన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి చర్మకారుడు ఉద్యమాల్లో పాల్గొనాలని వారు కోరారు.

మాట్లాడుతున్న నాయకులు, చిత్రంలో ఎండి ఆనంద్ బాబు, తదితరులు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆలూరు

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు స్థానిక జ్యోతిబసు భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో రాజకీయ అంశాలపై రెండవ రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజినేయులు మాట్లాడుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ కరెంటు బిల్లులతో జనానికి షాక్ ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుదలను విరమించుకోవాలన్నారు. వేసవి మండిపోతూ, విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతుంటే, ఈనెల విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు కరెంట్ షాక్ కొట్టినట్లయిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తూ, ఒకేసారి ట్రు అప్ చార్జీల వసూళ్ల నిలిపి వేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జరుగు పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కేపీ నారాయణ స్వామి, కృష్ణ, వెంకటేశ్వర్లు, షాకీర్, శేఖున్ బి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సేవకులకు పే స్కేల్ అమలు చేయాలి

- గ్రామ సేవకుల సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు

ప్రజాశక్తి - కౌతాళం

గ్రామ సేవకులకు పే స్కేల్ అమలు చేయాలి అని గ్రామ సేవకుల సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు మండల కేంద్రంలో గ్రామ సేవకుల మండల జనరల్ బాడీ సమావేశం హల్వి వీరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సేవకుల జిల్లా అధ్యక్షులు బి రామాంజనేయులు, జిల్లా నాయకులు ప్రహల్లాద, రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి ఈరన్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సేవకుల జిల్లా అధ్యక్షులు రామాంజనే యులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ అమలు చేయడానికి, రెవిన్యూ పన్నులు వసూలు చేయడంలో ముందుంటూ ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తున్న గ్రామ సేవకుల కృషిని ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. గ్రామ సేవకులకు ప్రమోషన్లు ఇచ్చి, ధరలకనుగుణంగా జీతాలు పెంచి, నామినీలను వీఆర్ఏలగా గుర్తించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాటానికి సన్నద్ధం కావాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా మారెప్ప, అధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా హాల్వి వీరేష్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా మనోహర్, సహాయ కార్యదర్శిగా మంజునాథ్, సహాయ కార్యదర్శిగా మంగమ్మ, మరో 11 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మాట్లాడుతున్న గ్రామ సేవకుల సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆదోని

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదోని ఇస్వీ అప్‌లైన్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. ఆర్‌పి ఎస్ఐ రామస్వామి తెలిపిన వివరాల మేరకు.. మద్దికెర మండలం అగ్రహారం గ్రామానికి చెందిన జి విజయ్ వ్యవసాయంలో నష్టం వచ్చి అప్పులపాలై 20 రోజుల క్రితం కుటుంబంతో ఆదోనికి వచ్చాడు. ఆటో నడుపుకుంటూ జీవినం సాగిస్తు న్నాడు. జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

జి. విజయ్ (ఫైల్)

నేడు దేవనకొండకు మంత్రి గుమ్మనూరు రాక

ప్రజాశక్తి -దేవనకొండ

రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోమవారం దేవనకొండ మండలంలోని చెల్లెల చలిమల, బంటుపల్లి గ్రామాల్లో జరిగే గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరవు తున్నట్లు మండల జడ్పిటిసి కిట్టు, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున ఆదివారం విలేకరులకు తెలిపారు. గడపగడపకి వైసీపీ ప్రభుత్వం కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమ స్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తల అభిమానులు హాజరుకావాలని వారు కోరారు.

దళితుల ఫిర్యాదుల మీద తక్షణమే

- మాల మహానాడు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దళితుల ఫిర్యాదులపై పోలీస్ రెవెన్యూ అధికారులు తక్షణమే స్పం దించాలని మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రంగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మాల మహానాడు జిల్లా నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో కౌతాళం కోసిగి మండలాలను పర్యటించారు. ముఖ్యంగా దళితుల సమస్యలు త్రాగునీరు విద్యుత్ స్మశాన వాటికలు వంటి మేజర్ సమస్యలమీద విశ్లేషణ చేసి అధికారులను కలిశారు. త్వరలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని కలిసి సమస్యలును ఆయన దృష్టికి తీసుకుని వెళ్తా అని తెలిపారు. కౌతాళం, రౌడూరు పర్యటించి మాలల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం దేవాలయంలో అందరిని సమావేశం ఏర్పాటు చేసి జాతిని ఉద్దేశించి మాట్లాడారు. జనాలనుండి భారీ స్పందన రావడంతో త్వరలో కౌతాళం మండలంలో భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహం చేయాలని అని దళిత నాయకులకు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య తెలిపారు. ఎన్నికల నాటికి అందరు సిద్ధంగా ఉండాలని తెలిపారు. కౌతాళం పోలీస్ స్టేషన్, రెవెన్యూ ఆఫీస్‌లను సందర్శించి నాయకులు అందరిని పరిచయం చేశారు. దళితుల ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వద్దని తెలిపారు. మాల మహానాడు ఎప్పుడు వారికి అండగా ఉంటుందని తెలిపారు. త్వరలో అన్ని మండలాలు పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మల్లేష్, ఎమ్మిగనూరు యువనాయకులు రామ్ నర్సింహా, దామోదర్, జంబన్న, కౌతాళం మాలమహానాడు నాయకులు గోవిందు, వీరేష్, రమేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

- ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించుకోవడానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య తెలిపారు. ఆదివారం మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో ఇప్పటి వరకు జగనన్న ప్రవేశపెట్టిన పథకాలలో వర్తింప లేని వారు ఉంటే తగిన ఆధారాలు చూపించి వెంటనే పథకాలను వర్తింప చేసే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం చేపడుతున్నామని, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు ఇంటింటికి తిరిగి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ యువ నాయకులు జుటూరు మారయ్య పాల్గొన్నారు.

ఐఎంఎ అవగాహన

అవగాహన ప్రచార కర పత్రాలను పంపిణీ చేసిన వైద్యులు

సాదాపురంను దత్తత తీసుకున్న ఐఎంఎ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు గ్రామాలను దత్తత తీసుకోవడంలో భాగంగా ఆదివారం మండలంలోని సాదాపురం గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు సెంట్రల్, స్టేట్ వర్కింగ్ కమిటీల సభ్యులు డాక్టర్ గోపీనాథ్, కృష్ణమూర్తి, హరీష్, జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఐఎంఏ ఆధ్వర్యంలో గ్రామంలో వ్యాధి నిర్ధారణ, అవగాహన సదస్సులు నిర్వహించారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ వ్యాధులు సోకిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. అనంతరం వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలకు సంబంధించిన కరప్రతాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , గ్రామ పెద్ద మురళీ పాల్గొన్నారు.

సాలీల సమస్యలు పరిష్కరించాలి

- అఖిలభారత స్వకుళ సాలీల సంఘం

ప్రజాశక్తి - ఆదోని

సమస్యల పరిష్కారానికి స్వకుళ సాలీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని అఖిలభారత స్వకుళ సాలీల సంఘం జాతీయ అధ్యక్షుడు చిల్లెల రమేష్ తెలిపారు. ఆదివారం ఆదోనిలో ఓ ఫంక్షన్ హాల్ లో సంఘం సమావేశం జరిగింది. అఖిల భారత స్వకుళ సాలీల సమావే శానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను స్వాగతం పలికారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిలళే రమేష్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కామ్లే నగేష్, సమాజ అధ్యక్షులు, కార్యదర్శి జింది లక్ష్మణ్, నాగరాజు, కృష్ణ, సాయి, తాయప్ప, రామకృష్ణ, శ్రీనివాసులు మాట్లాడారు. చేనేతలకు ప్రత్యేక రిజర్వేషన్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే అన్ని రాష్ట్రాల్లో చేనేతలను సమజ్ సభ్యులను గుర్తించి జనాభా గణగణను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలోతమ కులాన్ని బిసి-ఎలోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రంలో ఓబీసీగా ఉన్న తమను ఓబిసి ఏ1 గా గుర్తించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో పాల్గొన్న అఖిల భారత స్వకుళ సాలీల సంఘం నేతలు

శ్రీ మఠంలో భక్తులకు ఆశ్రయం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా ఆశ్రయం కల్పించారు. రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మంత్రాలయం చేరుకున్న భక్తులకు శనివారం రాత్రి శ్రీ మఠం నిర్వహణలో ఉన్న అద్దె గదులు పూర్తిగా నిండి పోవడంతో కొందరు భక్తులు ప్రైవేటు లాడ్జీలను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకున్నారు. అద్దె గదులు దొరక్క అవస్థలు పడుతున్న భక్తులను గమనించిన శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆదేశాల మేరకు శ్రీ మఠం మేనేజర్ యస్కే శ్రీనివాసరావు చిరుజల్లులు పడుతున్న నేపథ్యంలో భక్తులకు శ్రీ మఠం నిర్వహణలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలోను, అన్నపూర్ణ భోజనశాలలో ఉచితంగా విడిది ఏర్పాటు చేసి సేవాభావం చాటుకున్నారు.

వివాహిత మహిళతో వాలంటీర్ ఉడాయింపు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండల పరిధిలోని చిలుకలడోన గ్రామానికి చెందిన వివాహిత మహిళతో గ్రామ వాలంటీర్ ఉడాయించాడు. శనివారం నాడు మహిళ భర్త హనుమంతు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తన భార్య మహాలక్ష్మి, కూతురు మానస కిడ్నాప్‌కు గురైయ్యారని ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామానికి చెందిన మహిళను మండ లంలోని చిలుకలడోన గ్రామానికి హనుమంతుకు ఇచ్చి వివాహం చేశారు. పెళ్ళైన ఏడాది తర్వాత మానస ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. గతంలోనే చెట్నిహల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం గ్రామ వాలంటీర్‌గా పని చేస్తున్న అంజితో పరిచయం ఉంది. ఆ పరిచయం ప్రేమగా మారి ప్రియుడుతో వెళ్లిపోయిన్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. వాలంటీర్ నిర్వాకం చెట్నిహల్లి గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణు గోపాల్ తెలిపారు.

'వెన్నెల వాన' పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండల పరిధి లోని కంబదహాళ్ ప్రాథమికొన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న రచించిన కొత్త పుస్తకం 'వెన్నెల వాన' బాలగేయాల సంక లనం అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్, కర్నూలు జిల్లా కన్స్యూమర్ ఫోరమ్ జడ్జి నరహరి నారాయణ రెడ్డిల చేతుల మీద "ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజ నీర్స్", మైసూర్‌లో ఘనంగా ఆవిష్కరించారు. కన్నడ-తెలుగు కవితా గోష్ఠిలో కవితాగానం అనంతరం బాలసాహిత్యవేత్త సోమన్నను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేశవయ్య,నాగేశ్వరరావు శ్రీశ్రీ కళావేదిక జాతీయ, రాష్ట్ర సభ్యులు, కవులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత బాలబంధు గద్వాల సోమన్నను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు, శ్రేయో భిలాషులు, విద్యార్థులు అభినందించారు.

పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

గద్వాల సోమన్న ను సన్మాస్తున్న దృశ్యం

దాతృత్వం చాటుకున్న స్నేహితుల బృందం

- మిత్రుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

ప్రజాశక్తి- దేవనకొండ

గుండెపోటుతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి మృతుడి స్నేహితుల బృందం ఆర్థిక సాయం చేసింది. మండల కేంద్రమైన దేవనకొండ జిల్లా పరిషత్ హైస్కూల్లో 1994 -95 బ్యాచ్ పదవ తరగతి సంబంధించిన విద్యార్థి పి పురుషోత్తం నెల కింద గుండెపోటుతో మరణిం చాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో అదే బ్యాచ్‌కు సంబంధిం చిన తోటి మిత్రులు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలను అందజేశారు. మృతుడి కుటుంబ సభ్యులు స్నేహితుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

కాపు, బలిజల సమస్యల పరిష్కారానికి కృషి

- కాపు తెలగ బలిజ సంఘం

ప్రజాశక్తి - ఆదోని

కాపు తెలగ బలిజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆ సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడు లక్ష్మన్న, అధ్యక్షుడు కరణం రంగస్వామి అన్నారు. ఆదివారం స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆదోని కాపు తెలగ బలిజ సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు బలిజలు ఐక్యత చాటి అన్ని రంగాలలో ముందుండాలన్నారు. గౌరవ అధ్యక్షుడుగా లక్ష్మణ, అధ్యక్షుడుగా కరణం రంగస్వామి, కార్యదర్శిగా చందం మల్లికార్జున, కోశాధికారిగా బండి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా 5 మందిని, సహాయ కార్యదర్శులను ఏడు మంది తోపాటు మరికొంతమంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో సీనియర్ సభ్యులు గోపాలకృష్ణ, న్యాయవాది నాగేంద్రయ్య, జిల్లా కాపునాడు సంఘ అధ్యక్షుడు భీమ లింగప్ప, వెంకటేశు, మల్లారెడ్డి, సతీష్, రామాంజనేయులు, చైతన్య, శ్రీను పాల్గొన్నారు.

బియ్యపు గింజపై ముఖ్యమంత్రి చిత్రపటం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణం మిలిటరీ కాలనీ నందు నివసిస్తున్న సూక్ష్మ కళాకారుడు డాక్టర్ బారికి చంద్రశేఖర్ మరోసారి తన ప్రతిభాను నిరూపి ంచుకున్నారు. బియ్యపు గింజపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి పెయింట్ వేశారు. 2012 నుండి ఎన్నో సూక్ష్మ కళ కనబరుస్తూ.. లింకా వరల్డ్ రికార్డ్, గిన్నిస్ రికార్డు, గ్లోల్ డెన్ వరల్డ్, ఈలైట్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అంటూ ఎన్నో రికార్డులు సాధించాడు. తన ప్రతిభతో స్వచ్ఛభారత్‌పై నిర్మిస్తూ దర్శకత్వం వహించిన కేవలం మూడు నిమిషాల నిడివి గల మై ఇండియా క్లీన్ అండ్ గ్రీన్ షార్ట్ ఫిలింకి గాను ఇండియన్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా జాతీయ అవార్డును అప్పటి ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే వరల్డ్ రికార్డ్ యూనివర్సిటీ, వియత్నం ద్వారా 2014లో గౌరవ డాక్టర్ అందుకున్నారు. రికార్డులు, అవార్డులు తప్ప ప్రోత్సాహ ఆర్థిక సహాయము పొందడం లేదు. అందుకు బాధ వ్యక్తం చేస్తూ ఎపి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెయింటింగ్ బియ్యపు గింజపై వేశాడు. వారి ప్రతిభాను గుర్తించి ఆర్థిక ప్రోత్సాహంతో ప్రభుత్వ గుర్తింపు ఇవ్వవలసిందిగా పలువురు కోరుతున్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ADONI

O.S.No. 238/2022.

Between :

Beldar Mohammed Ghouse .....Plaintiff

Vs.

N. Ramanjaneya Reddy ....Defendant

SUMMONS

N. Ramanjaneya Reddy,
S/o. N. Purushottam Reddy, 37 Years Hindu, R/o Linganathana Halli Village, Hologunda Mandalam, Kurnool Dist. A P.

Where as the above named Plaintiff has filed the above suit for Recovery of Suit claim of Rs. 1,56,000/- Court costs, Future Interest at 24%. P.A. etc due under the Suit promote.

You are here by Summoned to appear before this court on the 28th day of June, 2023 at 10.30 A.M in person or through Pleader duty instructed and able to answer all material Questions relating to the Suit Claim by filing a written statement along with documents if any to support your defence with in 30 days from this day. Else the Suit will be decided in your absence by setting you exparte.

Sri T.S. Yasasswy
M.com. LLM
Advocate for plaintiff
Adoni. Cell : 94919 63330

ప్రజాశక్తి
సోమవారం 26 జూన్ 2023 5 నంద్యాల

గిరిజనులకు జీవనోపాధి కరువు

- ప్లాస్టిక్ పట్టాల గూడారాల్లో జీవనం - గృహాలు మంజూరైనా నిర్మించుకోలేని స్థితి
- టిబి బారిన వేంపెంట చెంచుగూడెం వాసులు - సరైన పౌష్టికాహారం లేక మూడు రోజుల్లో ఇద్దరు మృతి
- ఎమ్మెల్యే సందర్శించినా పరిష్కారానికి నోచని సమస్యలు

జగనన్న కాలనీలో గృహాలు మంజూరయినా నిర్మించుకోలేక గుడారాలు వేసుకున్న నివసిస్తున్న గిరిజనులు

శిథిలావస్థకు చేరుకున్న గృహాలు

ప్రజాశక్తి - పాములపాడు

గిరిజనులకు సరైన జీవనోపాధి లేక అర్థాకలితో అలమటిస్తున్నారు. శిపెరిగిన ధరలతో నిత్యవసర వస్తువులు కొని తినలేక వ్యాధు బారిన పడుతున్నారు. సరైన పౌష్టిక ఆహారం అందక మరణిస్తున్న పరిస్థితి వేంపెంట చెంచుగూడెంలో నెలకొంది. శిథిలావస్థలో ఉన్న గృహాల్లో ఉండలేక ప్లాస్టిక్ పట్టాల గూడారాలు వేసుకుని జీవిస్తున్నారు. జగనన్న కాలనీలో గృహాలు మంజూరయినా నిర్మించుకోలేని స్థితిలో వారు ఉన్నారు. టిబి వ్యాధి బారిన పడిన వారు సరైన పౌష్టికాహారం లేక మూడు రోజుల వ్యవధిలో ఇద్దరు మృతి చెందారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చెంచు గూడెంను సందర్శించి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినా ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదు.

పాములపాడు మండలం వేంపెంట చెంచుగూడెంలో 39 కుటుంబాలు ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా వీరికి పక్కా గృహాల నిర్మాణ సమస్య నెలకొంది. దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అందులో జీవనం సాగించలేక ప్లాస్టిక్ పట్టాలతో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ గూడెంను గతంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. అప్పటికప్పుడు దాటవేసే విధంగా హామీలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో శూన్యం. 23 మంది చెంచులకు జగనన్న కాలనీలో గృహాలు మంజూరైనప్పటీ వారు నిర్మించుకోలేని పరిస్థితి ఉంది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈ కాలనీని సందర్శించి పక్కా గృహాలు నిర్మించేందుకు స్వచ్ఛంద సంస్థకు అప్పజెబుతామని చెప్పారు. థర్డ్ పార్టీ వచ్చి కట్టే విధంగా చూస్తామన్నారు. కానీ నేటికీ ఆచరణకు నోచుకోలేదు. మరో పక్క ఈ గూడెంలో నివసించే గిరిజనులకు ఐటిడిఎ వారు జీవనోపాధి కోసం ఒకటి నుండి రెండు ఎకరాల వరకు పొలాన్ని గతంలో ఇచ్చారు. కానీ 2009లో వచ్చిన వరదల్లో మొత్తం మట్టి కొట్టకపోవడంతో పొలం వ్యవసాయానికి పనికి రాకుండా రాతిబండ తేలింది. దీంతో గిరిజనులకు ఎలాంటి ఉపాధి పనులు లేక జీవనం సాగించడం కష్టతరంగా మారింది. గతంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో వీరికి ఉపాధి పనులు నిర్వహించి కొంతవరకు జీవనోపాధి కల్పించేవారు. ఇప్పుడు ఐటిడిఎ తరపున కాక ఎన్ఆర్ఈజీఎస్ కిందకు చేర్చడంతో పని చేసిన వారికి బిల్లులు రాక ఉపాధి పని లేక జీవనాధారం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. గూడెంలో ముగ్గురు టిబి వ్యాధి బారిన పడ్డారు. వీరికి సరైన పౌష్టికాహారం లేకపోవడంతో ఇద్దరు మరణించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీరికి జీవనోపాధి కల్పించి ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది.

టిబితో గిరిజనుడు మృతి

మండలంలోని వేంపేంట చెంచుగూడెంలో టిబి వ్యాధితో బాధపడుతూ సరైన పౌష్టికాహారం లేక భూమని వీరన్న (55) ఆదివారం మృతి చెందాడు. గత శుక్రవారం ఇదే గూడెంకి చెందిన ఇళ్ల నాగవల్లి (10) టిబితో బాధపడుతూ సరైన పౌష్టికాహారం లేక మరణించింది. మూడు రోజుల వ్యవధిలో గూడెంలో ఇద్దరు మృతి చెందడంతో విషాదం అలుముకుంది.

జీవనోపాధి కల్పించాలి.. పౌష్టికాహారం అందించాలి

టిబితో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రభుత్వం వీరికి జీవనోపాధి కల్పించి వ్యాధిన పడిన వారికి పౌష్టికాహారం అందించాలి. కొన్ని సంవత్సరాలుగా ఇల్లు లేక పట్టాలతోనే జీవిస్తున్న గిరిజనులకు తక్షణమే ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి. వర్షాకాలంలో గిరిజనుల జీవనం దుర్భరంగా ఉంటుంది. వారికి జీవనోపాధి లేక పూట గడవని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఐటిడిఎ తరపున జీవనోపాధి కల్పించి ఆదుకోవాలి. గూడెంలో మౌలిక వసతులు కల్పించాలి. గిరిజనులకు ఆరోగ్యపరంగా ప్రభుత్వం అన్ని విధాలా పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయాలి.

- నరసింహ నాయక్, ఎపి గిరిజన సంఘం సహాయ కార్యదర్శి.

చెరువు మట్టిని

అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

- వాహనాల సీజ్‌తో పాటు రూ. లక్ష జరిమానా
- ప్రజాశక్తితో మైనర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రఘురామి రెడ్డి ముఖాముఖి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'జిల్లాలో ఉన్న చెరువుల నుండి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తవ్వడం, తరలిస్తే అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తాం. జిల్లాలో చెరువుల మట్టి అక్రమంగా తరలింపు, అక్రమ మైనింగ్ పెరిగిపోతున్న దృష్ట్యా నియంత్రించేందుకు జిల్లా కలెక్టర్ టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. జిల్లాలోని చెరువుల్లో, కాలువల్లో అక్రమ తవ్వకాలు, మైనింగ్‌పై ఈ కమిటీ నిఘా ఉంటుంది' అని మైనర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రఘు రామిరెడ్డి వెల్లడించారు. చెరువుల్లో మట్టి అక్రమ తరలింపు నియంత్రణకు, చెరువుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై ఆయన ప్రజాశక్తితో ముఖాముఖి మాట్లాడారు.

జిల్లాలో ఎన్ని చెరువులు ఉన్నాయి..?

ఇఇ : జిల్లాలో మైనర్ ఇరిగేషన్ కింద 105 చెరువులు ఉన్నాయి. చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

జిల్లాలో చెరువులు అన్యాక్రాంతం అయినట్లు విమర్శలు వస్తున్నాయి. వాటిపై మీ స్పందన..?

ఇఇ : జిల్లాలో మేజర్‌గా అన్యాక్రాంతం అయినట్లు మా దృష్టిలో లేదు. మాకు తెలిసినంత వరకు ఆక్రమణకు గురి కాలేదు. కాకపోతే చెరువుల లోతట్టు ప్రాంతాల్లో పేద రైతులు సాగు చేసుకుంటున్నట్లు సమాచారం ఉంది. అది కూడా చెరువులు పూర్తి నిండుగా ఉంటే లోతట్టు ప్రాంతాలు జలమయమై పంటలు దెబ్బతింటాయి. కాబట్టి చెరువులలో నీరు తగ్గిన తరువాత పంటలు సాగు చేసుకుంటున్నారు. ఒక్క పంటే వస్తుంది. ఒక వేళ చెరువులు అన్యాక్రాంతం అయినట్లు తెలిస్తే వాటి రక్షణకు కలెక్టర్ ఆదేశాలతో చర్యలు తీసుకుంటాం.

రైతులు తమ భూములకు చెరువుల నుండి మట్టి తీసుకోవాలంటే అనుమతులు ఇస్తారా..?

ఇఇ : తప్పకుండా ఇస్తాం. మట్టి అవసరమైన రైతులు తమ భూమికి సంబంధించిన సర్వే నంబర్‌ను తహసీల్దార్ నుండి సర్టిపై చేయించుకోని రావాలి. అప్పుడు కలెక్టర్ ఆదేశాలతో అవసరమైన రైతులు క్యూబిక్ మీటర్‌కు 1 రూపాయి ప్రభుత్వానికి చలానా కట్టించుకొని అనుమతులు ఇస్తాం.

ఎర్రమట్టిని ఎక్కువగా అక్రమంగా తరలిస్తున్నారు కదా..! వాటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఇఇ : ఎర్రమట్టి సంబంధించి రెండు బ్లాక్ స్పాట్‌గా గుర్తించాం. అక్కడి నుండి ఎలాంటి అక్రమాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కువగా ఎర్రమట్టిని ఇటుకల తయారీకి అక్రమంగా తరలిస్తున్నట్లు మాకు సమాచారం ఉంది.. అదికూడా రాత్రి పూట తరలిస్తున్నారు. కాబట్టి రాత్రి పూట ఈ ఏరియాల్లో గస్తీ పెట్టాం. నిఘా ఉంది. తనిఖీలు నిర్వహిస్తున్నాం.

టాస్క్‌ఫోర్స్ టీంలు వేశారు కదా..! ఈ టీమ్‌లో ఏఏ శాఖలు ఉన్నాయి..?

ఇఇ : జిల్లాలో అక్రమమట్టి రవాణా నియంత్రణకు జిల్లా కలెక్టర్, ఎస్‌పిల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ టీంలు ఏర్పాటు చేశారు. ఈ టీమ్‌ల్లో మైనింగ్ శాఖ, మైనర్ ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్ శాఖల నుండి సభ్యులుంటారు. రైతు ఉపయోగం కాకుండా అక్రమంగా మట్టిని వ్యాపారం కోసం ఉపయోగిస్తే క్యూబిక్ మీటర్‌కు 40 రూపాయలు చొప్పున పెనాల్టీ వసూలు చేస్తాం.

ఆత్మకూరులో భారీ వర్షం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలో ఆదివారం సాయంత్రం దాదాపు గంటన్నరకు పైగా భారీ వర్షం కురిసింది. రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ వర్షం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో, డ్రైనేజీ లేని కాలనీలలో వర్షపు నీరు నిలిచిపోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. **కొత్తపల్లి :** మండలంలోని గ్రామాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొక్కెరంచ, నందికుంట, దుద్యాల, కొత్త మాడుగుల, ఏదురుపాడు గ్రామాల్లో మోస్తారు వర్షం పడింది. ఎర్రమఠం, ముసలమడుగు, గుమ్మడాపురం, శివపురం, లింగాపురం, వీరాపురం, మండల కేంద్రమైన కొత్తపల్లిలో చిరుజల్లులు పడ్డాయి. మోస్తారు వర్షం కురిసిన గ్రామాల్లో విత్తనాలు వేసేందుకు అదునుగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

ఆత్మకూరు : అర్బన్ కాలనీలో నిలిచిన వర్షపు నీరు

కొత్తపల్లి : నందికుంట సమీపంలో పొలంలో వర్షపు నీరు

పరిశ్రమలపైనా బాదుడు

- ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ రూపంలో భారం
- భారీగా పెరిగిన విద్యుత్ బిల్లులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లపైనా బాదుడు పడింది. ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ పేరుతో ప్రభుత్వం అదనపు భారం వేసింది. దీంతో పరిశ్రమలకు వచ్చే విద్యుత్ బిల్లులు భారీగా పెరిగాయి...

2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు వాడుకున్న విద్యుత్ వినియోగాన్ని 18 ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా తీసి ట్రూ అప్ చార్జీలు యూనిట్‌కు అప్పట్లో వినియోగించిన యూనిట్‌కు ఏడు పైసల చొప్పున వసూలు చేస్తున్నారని విద్యుత్ శాఖ చెబుతోంది. 2021-2022 సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్‌లో వాడుకున్న వినియోగానికి సంబంధించి అప్పట్లో వాడుకున్న వినియోగానికి యూనిట్‌కు 23 పైసలు చొప్పున ట్రూఅప్ భారం విధించారు. ఆ నెలకు సంబంధించిన విద్యుత్ బిల్లు జూన్ నెలలో వచ్చింది. అందులో సామాన్యులపై పెంపు భారం పడింది. సామాన్యులు, దుకాణదారులతో పాటు పరిశ్రమలపై కూడా ఈ నెలలో విద్యుత్ బిల్లులు ముట్టుకోవాలంటేనే షాక్ కొడుతోంది. గత ఏడాది ఆగస్టు నుంచే తొలి విడత ట్రూఅప్ ఛార్జీలను వసూలు చేస్తుండగా ఈ నెల నుంచి రెండో విడత ట్రూఅప్ ఛార్జీలను వసూలు చేస్తుండటంతో సామాన్యులపై అదనపు భారం పడుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 7,630 పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లు(ఎల్‌టి3) ఉన్నాయి. ఆ కనెక్షన్ల వినియోగదారులందరూ కలిసి మే నెలలో 2.91 లక్షల యూనిట్ల విద్యుత్‌ను వినియోగించారు. ఇలా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న వాణిజ్య వినియోగదారులందరి మీద ఒక్క నెలలోనే రూ.67.09 లక్షల మేర ట్రూ అప్ భారం పడింది. మరో వైపు ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్(ఎఫ్‌పిపిసిఎ) రూపంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులపై తీవ్ర భారం మోపింది. 2023 ఏప్రిల్‌లో వినియోగించుకున్న వినియోగానికి యూనిట్‌కు 40 పైసలు చొప్పునకింద అదనపు చార్జీలు జూన్‌లో వసూలు చేస్తున్నారు. ఇవి విద్యుత్ వినియోగదారుడికి అదనపు భారంగా మారింది. ఇలా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న వాణిజ్య వినియోగదారులపై ఎఫ్‌పిసిసిఎ రూపంలో ఈ ఒక్క నెలలోనే రూ.33.81 లక్షల మేర భారం పడింది. వినియోగదారులపై ట్రూఅప్‌తో పాటు ఎఫ్‌పిసిసిఎ రూపాల్లో భారం

వేయడంతో యూనిట్‌కు 63 పైసల చొప్పున భారం పడింది. గతంలో రూ.10వేలు కరెంట్ బిల్ వచ్చే వారికి ఈ నెలలో రూ.13వేల నుంచి రూ.15వేల వరకు కరెంట్ బిల్ వచ్చింది. గతంలో రూ.15వేలు బిల్ వచ్చిన వారికి ప్రస్తుతం రూ.20 వేలకు పైబడి కరెంట్ బిల్ వచ్చింది. గతంలో రూ.20 వేలు వచ్చే వారికి ఈ నెలలో రూ.25 వేల నుంచి రూ.28 వేల వరకూ కరెంట్ బిల్ వచ్చింది.

దాతల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి ఆదివారం నిర్వహించే పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని ప్రార్థన సమయం నిర్వాహకులు జాన.ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రార్థన సమయం ద్వారా 59వ ఆదివారం ప్రభుత్వాస్పత్రిలో బాయ్‌పల్లి గ్రామానికి చెందిన మల్లీరెడ్డి జనార్ధన్ ఆర్థిక సహాయంతో రోగులకు, గర్భవతులకు, బాలింతలకు రొట్టె, పప్పు, గుడ్డును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొట్టె, పప్పు, గుడ్డు తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో హొసన్నా వృద్ధాశ్రమ సూపర్వైజర్ భారతి, ఫక్రుద్దీన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

నిండు చూలాలికి ఆశ్రయం

ప్రజాశక్తి-డోన్

భర్త హింసలకు తట్టుకోలేక పుట్టింటికి వెళ్లలేక ఎటు వెళ్ళాలో ఎలా బతకాలో అర్థం కాని పరిస్థితిలో 23 యేళ్ల పరిమళ గర్భవతి హొసన్న వద్ధాశ్రమంలో చేరారు. పరిమళ చెప్పిన వివరాల ప్రకారం... 'మాది కర్నూలు ప్రాంతం. తల్లిదండ్రులు చాలా సంవత్సరాల కిందట చనిపోయారు. అక్క దగ్గర బతికాను. పర్లలో గౌండ పని చేసే వ్యక్తితో వివాహమైంది. నాకు పెళ్లి అయ్యి సంవత్సరం అయింది. ఇప్పుడు ఏడు నెలల గర్భవతిని. భర్త హింసలకు భరించలేక అక్క దగ్గరికి వెళ్లలేక ఎక్కడికైనా పోయి బతుకుదామా లేక చనిపోదామా అనే ఆలోచనతో డోను బస్టాండులో కూర్చుని ఏడుస్తూ ఉన్నాను. ఆకలితో అలమటిస్తున్న నాకు కొందరు భోజనం పెట్టారు. ఇక్కడ హోసన్న వద్ధాశ్రమం ఉందని మీరు అక్కడికి పోతే బాగుంటుందని అక్కడి ప్రజలు చెప్పారు. వారే ఆటోలో ఎక్కించి ఆశ్రమానికి పంపించారు. ఇది సార్ నా పరిస్థితి మీరు కాదంటే నేను బతకలేను' అని విలపించారు. స్పందించిన ఆశ్రమ నిర్వాహకులు జానప్రభాకర్ వెంటనే ఆమెను హోసన్న వృద్ధాశ్రమంలో చేర్చుకున్నారు. సూపర్వైజర్ భారతి గర్భవతికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రేమతో చూస్తున్నారని, దిక్కులేని వారికి తమ ఆశ్రమం ఆశ్రయం కల్పిస్తుందని తెలిపారు.

గర్భిణిని ఆశ్రమంలో చేర్చుకున్న నిర్వాహకులు జాన ప్రభాకర్

సొంత నిధులతో షాదీఖానా నిర్మిస్తా : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలో ముస్లిముల షాదీఖానాను తన సొంత నిధులతో నిర్మిస్తానని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ముస్లింల షాదీఖానను ఆయన పరిశీలించారు. షాదీఖానా ముళ్ళకంపలు, పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో వాటిని తొలగించేందుకు డోజర్ ం ఏర్పాటు చేసి తొలగించి చదును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు షాదీఖానాను మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు నిలిచిపోయాయని, నాలుగు సంవత్సరాలు అవుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో రూ. 30 లక్షలు సొంత నిధులు వెచ్చించి షాదీఖాన పనులను మొదలు పెట్టామని, 60 శాతం పూర్తయ్యాయని చెప్పారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముస్లింల ఓట్లు రావని షాదీఖానా పనులను కక్షసాధింపు చర్యతో గాలికి వదిలేశారని విమర్శించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం షాదీఖానాను తన సొంత నిధులతో పునర్మించి పున:ప్రారంభిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, తెలుగు యువత నాయకులు కాట్రేడ్డి మల్లికార్జునరెడ్డి, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అన్వర్ సాహెబ్, టిప్ టాప్ కలం, అల్తాఫ్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానాలో ముళ్ళ కంపలను దోజర్‌తో తొలగించి చదును చేయిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్

ఎంఇఒపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను ప్రైవేటు విద్యాసంస్థలకు అమ్ముకుంటున్న ఆత్మకూరు ఎంఇఒపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ధనుంజయ మీటింగ్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలను అమ్ముకుంటూ, విద్యను వ్యాపారంగా మార్చిన ఎంఇఒను వెంటనే విధులను తొలగించాలని డిమాండ్ చేశారు. పక్కదారి పడుతున్న ఉచిత పాఠ్య పుస్తకాలపై ఎస్ఎఫ్ఐగా ఉన్నతాధికారులకు తెలియజేసినా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించి ఇంకా 30 శాతం పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందలేదని తెలిపారు. వారం రోజుల నుంచి యదేచ్చగా ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల అక్రమ రవాణాకు సహకరించిన ఇద్దరు సిఆర్పిలు, ఎంఇఒపై జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ప్రేమ్, దిలీప్, గంగాధర్, లింగేష్, సాయి రాజేష్, వెంకటరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి

- ఎన్‌డిపిఎస్ కేసుల దర్యాప్తులో వేగం పెంచండి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజం చెలాయిస్తున్న రౌడీ షీటర్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వారిపై ఉక్కుపాదం మోపాలని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్ జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డిని ఆదేశించారు. ఎన్డీపిఎస్ కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. ఆదివారం కర్నూలు రేంజ్ డిఐజి కర్నూలు, నంద్యాల జిల్లా ఎస్పీలతో పాటు పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా రౌడీ షీటర్‌లపై, ఎన్‌డిపిఎస్ కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వారి జీవన విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అవసరమైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తెసుకొని పీడీ యాక్ట్ ప్రయోగించాలని తెలిపారు. పోక్సో కేసులలో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తద్వారా నిందితుడు కేసు నుంచి తప్పించుకోవడానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ సంబంధిత నేరాలలో రికవరీల మొదలగు వాటిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచి డిఎస్‌పి జెవి.సంతోష్, డిసిఆర్‌బి సిఐ జయరాములు, ఎస్ఐ సూర్యమౌళి తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్‌పి తదితరులు

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం చాగలమర్రిలోని 3, 4వ సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంకు విచ్చేసిన ఎమ్మెల్యేకు వైసీపీ రాష్ట మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల గురించి వివరించి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అందజేసిన పథకాలతో పాటు నూతనంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వేగంగా సేవలందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోహెల్, వైస్ ఎంపీపీ రఫి, ఎంపీటీసీ ఫయాజ్, లక్ష్మిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం, ఆర్ఎస్ రమణ,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, వైసిపి నాయకులు వెంకట రమణ, ఆర్ఎస్ రమణ, కొండయ్య, గేట్లమాబు, ఖాధర్‌బాష, మాబుసున్న, చక్రం బీడి షబ్బీర్, మన్సూర్, ఇజాజ్, అబ్దులా, శ్రీనివాస రెడ్డి, రమణారెడ్డి, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,ఎంపిడీఓ మహబూబ్‌దౌలా,ఏఓ రంగనేతాజి ఏఈలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. **మహానంది :** ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయంగా పని చేస్తున్నారని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మజరా బసాపురం, ఆంజనేయపురం, బుచ్చమ్మ తోట, బోయలకుంట్ల మెట్ట వద్ద 104వ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ వడుగూరి రామకృష్ణుడు, ఏపి మదాసికురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి శ్రీశైలం నియోజకవర్గ కన్వీనర్ గజ్జ పెద్ద పక్కీరయ్యలు ఎమ్మెల్యే శిల్పాను పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వైసీపీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, తహసిల్దార్ జనార్దన్ శెట్టి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, సర్పంచ్ చంటి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

మహానంది : సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సునీత

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని సాంత్వన ఆసుపత్రిలో హాస్పిటల్ ఎండీ డాక్టర్ సురేంద్ర నాథ రెడ్డి ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నంద్యాలలోని ప్రముఖ న్యూరో ఫిజీసియన్ డాక్టర్ సునీత పాల్గొన్న ఈ శిభిరంలో దాదాపుగా 120 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వీరిలో నలుగురిని మెరుగైన చికిత్సకు సాంత్వన హాస్పిటల్‌కి రెఫర్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుధామణి, ల్యాబ్ టెక్నీషియన్ ఉదయ్, సాంత్వన ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

27న మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి - నందికొట్కూరు

పురపాలక సంఘ సాధారణ సమావేశాన్ని ఈ నెల 27వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు హాజరుకావాలని తెలిపారు. పట్టణంలోని పలు సమస్యలపై చర్చ జరుగుతుందని, వర్షాకాలంలో డ్రైనేజీ, కల్వర్ట్‌ల నిర్మాణాల సమస్యలపై సభ్యులు చర్చలో పాల్గొనాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం డొంగు రస్తా వద్ద నంద్యాల టౌన్ నుండి కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఆదివారం పట్టుకున్నారు. లారీని స్టేషన్‌కు తరలించారు.

అన్నదాన పథకానికి విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అన్నదాన పథకానికి ఆదివారం హైదరాబాద్‌కు చెందిన వేముల మహేష్ కుటుంబ సమేతంగా కలిసి రూ.1,00,005లు విరాళంగా అందజేశారు. ముందుగా దాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం విరాళాన్ని అన్న ప్రసాద వితరణ విభాగ పర్యవేక్షకులకు అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను, ప్రసాదాలను, సంబంధిత ధ్రువపత్రాలను ఆలయ అధికారులు అందజేశారు.

విరాళాన్ని అందజేస్తున్న దాతలు

వీధి దీపాలను వేయండి సారూ..!

- నారపురెడ్డి కుంట గిరిజన గూడెం వాసులు వేడుకోలు

వీధి దీపాలను వేయాలని విన్నవిస్తున్న చెంచు మహిళలు

ప్రజాశక్తి-బండి ఆత్మకూరు

మండలంలోని నల్లమల అడవిలో ప్రాచీనం కాలం నుండి ఉన్న నారపరెడ్డి కుంట చెంచుగూడెం అరకొర విద్యుత్ సౌకర్యంతో గడిపేస్తోంది. చాలా కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కూడా లేదు. మూడేళ్ల క్రితం విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేసినా ఇప్పటి వరకూ విద్యుతీకరణ చేయలేదు. కనీసం వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదు. వాటిని నిర్మించి విద్యుతీకరణ చేయాల్సిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని అడవి బిడ్డలు వాపోతున్నారు. గిరిజన గూడేలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వ అధికారులు అతి ప్రాచీనమైన నారపరెడ్డి కుంట గిరిజన గూడెంలో మౌలిక సదుపాయాలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెంచు అడవి బిడ్డలు వాపోతున్నారు ప్రభుత్వం చేయాల్సిన అభివృద్ధి పనులు స్వచ్ఛంద సంస్థలు చేపట్టడం జరుగుతుందని, పక్కా గృహాలు, భూముల అభివృద్ధి స్వచ్ఛంద సంస్థలు చేయడం గమనార్హం. ఆర్డీఎస్ సంస్థ అడవి బిడ్డలకు పక్క గృహాలు నిర్మించగా విఆర్ఓ అనే స్వచ్ఛంద సంస్థ గిరిజనుల భూములను అభివృద్ధి చేసి ఉద్యాన పంటలైన మామిడి, జామ, నిమ్మ తోటలను ఏర్పాటు చేశారు. కాలనీలో అంతర్గత సి సి రోడ్లు నీటి కుళాయిలు వీధి దీపాలు వెంటనే నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

స్తంభాలను అలాగే వదిలిపెట్టారు

నారపరెడ్డి కుంట చెంచుగూడెం అభివృద్ధి కోసం అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదు. ఇంతవరకు కాలనీలో అంతర్గత రోడ్లు విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. మూడు సంవత్సరాల కింద తెచ్చిన స్తంభాలను అలాగే వదిలిపెట్టారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలి.

- మాండ్ల సుంకమ్మ, నారపురెడ్డి కుంట గూడెం.

పట్టించుకునే అధికారులు కరువయ్యారు

నారపురెడ్డి కుంట చెంచుగూడెం అతి ప్రాచీనమైనది. ఇక్కడ దాదాపు 75 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. వ్యవసాయం చేసుకోవడానికి లిఫ్ట్ ఇరిగేషన్ కావాలి మామిడి తోటలను రక్షించుకోవడానికి లిఫ్ట్ ఇరిగేషన్ చాలా అవసరం. ఇంత వరకు వీధి దీపాలు అంతర్గత రోడ్లు ప్రతి ఇంటికి కుళాయి వేయలేదు. మా అభివృద్ధిని పట్టించుకునే అధికారులు కరువయ్యారు. గిరిజన గూడేల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అధికారులు అమలుపరచడం లేదు. సౌకర్యాలు గిరిజన ప్రజలకు అందించకపోవడం తీవ్ర అన్యాయం.

- జెల్లి సుంకన్న, మాజీ విసిడి అధ్యక్షులు.

దొంగ ఓట్లతో వైసిపి కుట్రలు : టిడిపి

ప్రజాశక్తి - ఆత్మకూరు

రాష్ట్రంలో దొంగ ఓట్లతో మరోసారి దగా చేసి గద్దెనెక్కాలని వైసిపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని టిడిపి శ్రీశైలం నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేటర్ బన్నూరు రామలింగా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆత్మకూరులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకుడు దేవేల్ల మురళితో కలిసి క్లస్టర్ ఇంచార్జీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ కన్వీనర్, యూనిట్ ఇంచార్జీలను సమన్వయం చేసుకొని ప్రతి ఓటును వెరిఫికేషన్ చెయ్యాలని సూచించారు. శ్రీశైలం నియోజకవర్గంలో అభివృద్ధి చెయ్యడం చేతకాని అధికార పార్టీ నేతలు దొంగ ఓట్లను కోకొల్లలుగా ఎక్కించి రాబోయే రోజుల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని, వారి ఆటలను సాగనివ్వమని హెచ్చరించారు. ఉదాహరణకు ఆత్మకూరు పట్టణంలో నివాసం లేని గృహంలో ఏకంగా 34 దొంగ ఓట్లు ఎక్కించుకున్న దొంగ ప్రభుత్వం వైసిపి అని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో టిడిపికి ఆదరణ భారీగా పెరిగిందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబు నాయుడు, బుడ్డా రాజశేఖర రెడ్డిలదే గెలుపని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, శాబుద్దిన్, మల్లేశ్వర రెడ్డి, రాజా రెడ్డి, వెన్న శ్రీధర్ రెడ్డి, సుబ్బా రాజు, రవీంద్రా బాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బన్నూరు రామలింగారెడ్డి

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి : వైసిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని యువకులను వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ తెలిపారు. ఆదివారం చాగలమర్రిలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా యువకుడు అల్లబకాష్ స్వయం ఉపాధి కింద కొత్తగా ఏర్పాటు చేసిన ఏబీఎన్ఆర్ కార్ల సర్వీసింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను చక్కగా పోషించుకోవచ్చన్నారు. ఇక్కడ కార్ల సర్వీసింగ్ సెంటర్ లేక పొద్దుటూరు, కడప, నంద్యాల లాంటి దూరప్రాంతాలకు కార్ల యజమానులు వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇక్కడే ఈ సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా కార్ల యజమానులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుతో మరి కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించవచ్చన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, ఎంపీటీసీ ఫయాజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా జాబిర్, వార్డు సభ్యులు ముల్లా బ్రాందీన్, పెయింటర్ షరీఫ్, మన్సూర్, వైసిపి నాయకులు ముల్లా ఖాదర్బాషా, కొత్తపల్లి అబ్దుల్లా, ముల్లా ఇబ్రహీం, మదర్ వలి, ముల్లా సద్దాం, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

సర్వీసింగ్ సెంటర్ ప్రారంభిస్తున్న షేక్ బాబూలాల్

మాట్లాడుతున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

త్వరలో మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభ

- ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల జిల్లా కేంద్రంలో త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిదులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణ రెడ్డి, నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, గైనకాలజిస్టు డాక్టర్ అరుణ, మహిళా ఉద్యమ నాయకురాలు గౌరు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగామ ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లైఫ్ సభ్యుడు ప్రతాపరెడ్డి ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల పట్టణానికి చెందిన లైఫ్ రక్త సహాయక బృందం సభ్యుడు కైప ప్రతాపరెడ్డి (42) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందాడు. ఉదయం తోటి మిత్రులతో కలిసి వాకింగ్ పోయి వచ్చిన తర్వాత టీ దుకాణం దగ్గర టీ సేవిస్తుండగా చాతిలో నొప్పి అని అనారోగ్యానికి గురయ్యాడు. తోటి మిత్రులు ప్రతాపరెడ్డిని హాస్పిటల్‌కు తరలిస్తుండగానే మృతి చెందాడు. ప్రతాప రెడ్డి లైఫ్ రక్త సహాయక బృందంతో కలిసి అనేక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కొడుకును కడతేర్చిన తండ్రి

ప్రజాశక్తి - వెలుగోడు

మద్యానికి బానిసైన కొడుకు ప్రవర్తనతో విసుగెత్తిపోయిన కన్నతండ్రి కడతేర్చిన సంఘటన వెలుగోడు పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. ఆత్మకూరు సీఐ సుబ్రహ్మణ్యం, వెలుగోడు ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. వెలుగోడు పట్టణంలోని ఎస్‌సి కాలనీ మారెమ్మ గుడి వద్ద రామకృష్ణ మద్యానికి బానిసై తల్లిదండ్రులను, భార్యని నిత్యం వేధించేవాడు. దీంతో రామకృష్ణ(35)ను తండ్రి నారాయణ ఆదివారం వేకువజామున తలపై రోకలితో కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతి చెందిన రామకృష్ణ (35)

వైద్యం అందిస్తున్న మహిళా డాక్టర్

గ్రామీణ పేదల కోసమే ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంజామల : గ్రామీణ పేదల కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ ట్రస్ట్ చైర్మన్ దస్తగిరి తెలిపారు. ఆదివారం మండలంలోని మంగపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల నుంచి మంచి అనుభవజ్ఞులైన డాక్టర్లు వచ్చి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. చెవి, కంటి, గుండె, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు, అన్ని రకాల వ్యాధులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారని తెలిపారు. వచ్చిన వారందరికీ మధ్యాహ్నం భోజనం వసతి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సంజామల, కోవెలకుంట్ల మండలాల నుంచి పేద ప్రజలు వచ్చి వైద్యం తీసుకుంటున్నారని తెలిపారు.

దేవస్థానం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పలుకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి సారథ్యంలో దాతలు విరాళాలు ఆదివారం అందజేశారు. బేతంచెర్ల పట్టణానికి చెందిన సోమశేఖర్ రూ. 20 వేలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చదువుతోపాటు తైక్వాండాలో రాణించాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

విద్యార్థులు చదువుతోపాటు తైక్వాండోలో కూడా రాణించాలని డాక్టర్ రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రజ్ఞ జూనియర్ కాలేజీలో కర్నూలు జిల్లా తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించారు. తైక్వాండో పోటీలకు విచ్చేసిన 300 మంది విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరు చదువుతోపాటు తైక్వాండోలో రాణించాలని తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులకు క్రీడల్లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి క్రీడల్లో సాధన చేయించాలన్నారు. రాష్ట్ర తైక్వాండో కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో తైక్వాండో క్రీడలలో 30 సంవత్సరాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు సాధన చేస్తున్నారని, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించారన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సర్దార్ ఖాన్, బిలాల్ భాష, సురేంద్ర, షేక్ ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - చాగలమర్రి

స్థానిక శివరామానంద ఆశ్రమంలో ఆచార్య అభినవ శంకరనంద స్వామి సమక్షంలో జిల్లా సహా కన్వీనర్ సల్లా నాగరాజు, జిల్లా యోజన ప్రముఖ కె.రమణయ్య, జిల్లా ధర్మ ప్రచారక్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం మండల సమావేశం నిర్వహించి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సహా కన్వీనర్ కర్నాటి హేమ కరాయరెడ్డి, బడిగెంచల రఘురాం, మహిళా కన్వీనర్ తొమ్మండ్రు భవాని, కమిటీ సభ్యులుగా వన్నెం వేణుగోపాల్, సంజీవరెడ్డి చిన్నవంగళి, లుక్కాని. ఓబులేసు, గంగాలం సుబ్బయ్య, శివ దస్తగిరి, కిషోర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బడిగెంచల దామోదర్, శివ శంకర్ గుత్తి, నరసింహులు, రాంపుల్లయ్య సుమన్, అమర్ కోటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మోకాలు, కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు

- ఇన్ ప్లాంట్‌పై అపోహాలు వద్దు
- వర్కింగ్ జర్నలిస్ట్‌లకు ఉచిత ఒపి, వైద్య సేవల్లో రాయితీ
- సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మారుతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

శ్రీ కాత్యాయిని మెడికల్, సర్జికల్ సేవా సమితి ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో పలు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మారుతి తెలిపారు. ఆదివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మోకాలు, కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేస్తామని, మోకాళ్ళ నొప్పులు, మోకాలు చిప్పలు అరిగిపోయిన వాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. మోకాలు చిప్ప మార్పిడి సర్జరీలు నెలకు 10 చేయాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 8 విజయవంతంగా చేసినట్లు పేర్కొన్నారు. సర్జరీ చేసిన 6 గంటలలోపే పేషెంట్లు లేచి నడవచ్చున్నారు. ఎంతో అత్యాదునాతన పరికరాలతో, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్జరీలు, ఎలాంటి నొప్పి లేకుండా అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్ వైద్యులచే సేవలు ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే వర్కింగ్ జర్నలిస్ట్‌లకు ఉచితంగా ఒపి, వైద్య సేవల్లో రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్ట్‌లకు తమ హాస్పిటల్ తరపున రూ.1200 చెల్లించి ఇన్సూరెన్స్ చేయిస్తున్నట్లు తెలిపారు.

పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : ఎఐకెఎస్

ప్రజాశక్తి - బేతంచెర్ల

రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. ఈ నెల 30న రైతుల సమస్యలపై విజయవాడలో జరగబోతున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం స్థానిక కార్యాలయంలో మహాధర్నా గోడపత్రికలను రైతు సంఘం మండల అధ్యక్షుడు సీతారాంపురం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లో పంటలు వేసి నష్టపోయిన రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సర్వోత్తమ్ రెడ్డి, రామ్మోహన్, రామ తిమ్మరెడ్డి, కృష్ణన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. రాష్ట్రంలో ఎండలు తగ్గి చల్లబడడంతో క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలోవచ్చారు. తెలుగు రాష్ట్రాల నుండి కాక కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో శ్రీశైలం చేరుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తెల్లవారుజామున 4-30 గంటల నుండి స్వామి అమ్మవార్లను ఉచిత, శీఘ్ర, అతి శీఘ్ర క్యూలైన్లలో భక్తులు వేచి ఉండి దర్శించుకున్నారు. సుమారు రెండు గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తెల్లవారుజామున 5 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి మహా మంగళహారతి అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు అడిగిన అన్ని ఇచ్చేందుకు లడ్డు ప్రసాదాలు అందుబాటులో ఉంచారు. క్షేత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండాప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నిగా కెమెరాలతో కంట్రోల్ రూమ్‌లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. క్షేత్ర పరిధిలో కమ్యూనిటీ సత్రాలు భక్తులతో నిండిపోయాయి దేవస్థానం గదులు, కాటేజీలు, సత్రాలన్నీ భక్తులతో నిండిపోయాయి.

గీతా యోగాసన సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలో నివాసం ఉంటున్న వెల్దుర్తి మండలం గువ్వలకుంట్లకి చెందిన ఎలక్ట్రీషియన్ కురువ శ్రీనివాసులు కుటుంబానికి గీతా యోగాసన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో గురూజీ రాంపుల్లయ్య రూ. 50 వేలు ఆర్థికసాయం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసులు గీతా యోగాసన సంఘం సభ్యుడిగా ఉంటూ సంఘం చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని, అయితే విద్యుత్ పని చేస్తూ ప్రమాదానికి గురై కోలుకోలేక మృతి చెందాడని తెలిపారు. పేద కుటుంబం కావడంతో కూతురు, కుమారుడు చదువు నిమిత్తం సంఘం ఆధ్వర్యంలో గువ్వలకుంట్ల గ్రామానికి వెళ్లి రూ. 50 వేలు అందించినట్లు చెప్పారు. డోన్ పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళాశాలలో వారి విద్యాభ్యాసానికి ఎటువంటి ఫీజు లేకుండా చదువును అందిస్తామని కళాశాల యాజమాన్యం కల్లా మహేశ్వర్ రెడ్డి, కుల్లాయిరెడ్డిలు తెలిపారని అన్నారు. కార్యక్రమంలో గీతా యోగసన సంఘం సభ్యులు మాకం బాలు, మీసేవ శ్రీరాములు, రంగస్వామి, సంగాల సాయిబాబా, బాబు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

కురువ శ్రీనివాసులు కుటుంబానికి రూ. 50 వేలు అంజదేస్తున్న గీతా యోగాసన సంఘం సభ్యులు

సన్మానం చేస్తున్న దృశ్యం

రెవరెండ్ ఏసురత్నంకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ ఇమ్మానుయేలు (ఎస్పిజి) చర్చి నుండి కర్నూలుకు బదిలీపై వెళ్తున్న రెవరెండ్ ఏసురత్నం, కర్నేలమ్మలను సంఘ పెద్దలు ఆదివారం శాలువా, పూలమాలతో సన్మానించి బంగారు ఉంగరం బహుకరించారు. ఈ సందర్భంగా కోశాధికారి కృపానందరాజు మాట్లాడుతూ రెవరెండ్ ఏసురత్నం తన 44 సంవత్సరాల సర్వీస్‌లో నంద్యాల డయాలసిస్‌లో సీనియర్ పాస్టర్, ఆరాధన క్రమాన్ని బాగా నేర్పించారన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ బాబురావు, స్త్రీల సహవాస సెక్రెటరీ ఫ్లోరెన్స్, పాస్టర్లు రెవరెండ్ మనోహర్, రెవరెండ్ సంపత్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మోడల్‌లో ఖాళీ సీట్లకు దరఖాస్తు

ప్రజాశక్తి - రుద్రవరం


మాట్లాడుతున్న ప్రిన్సిపల్

రుద్రవరం ఆదర్శ పాఠశాలలో 7, 8, 9వ తరగతులకు గాను ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీలోపు ఆధార్, స్టడీ సర్టిఫికేట్‌లను తీసుకొని, స్కూల్‌కి వచ్చి పేరును రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలియజేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు పాఠశాలకు వెళ్లి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. మెరిట్, రోల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేస్తామని పేర్కొన్నారు.

డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు సన్మానం

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలం గోరుమానుకొండ తండా గ్రామానికి చెందిన బంజారా వాసి డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు ప్రమోషన్ వచ్చినందుకు తండా వాసులు ఆయనను ఆదివారం ఘనంగా సన్మానించారు. డాక్టర్ శ్రీనివాస్ నాయక్ కడప రిమ్స్ మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ హెచ్ఒడి నుండి కాలేజీ వైస్ ప్రిన్సిపాల్‌గా ప్రమోషన్ పొందిన సందర్భంగా తండా ప్రజలు అతనిని ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం తండా ప్రజలు మాట్లాడుతూ డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు మరిన్ని పదవులు రావాలని కోరుకుంటూ అతనికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం చేస్తున్న దృశ్యం